


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 12-03-2023 సంపుటి : 04 సంచిక : 173 పేజీలు : 4 వెల : రూ 3-00


# పరీక్షా కేంద్రాల వద్ద 144 సీఆర్పీసీ సెక్షన్ అమలు

**ఉదయం 9 గంటలకు కచ్చితంగా ప్రధాన ద్వారాలు మూసివేత**

**విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ**

తిరుపతి శనివారం నాడు రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల సమావేశ మందిరం నందు జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్ లతో జిల్లా ఎస్పీ పి పరమేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారు గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ, ఈ సంవత్సరం చాలా ప్రతిష్టాత్మకంగా ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. అందులో మనం కూడా భాగస్వామ్యం అయినందున చాలా సంతోషం ఈ భాద్యతను గుర్తెరిగి భాద్యతలను అప్పగించిన అధికారులందరూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిఖచ్చిగా విధులు నిర్వర్తిన్నాల న్నారు. భద్రతాపరంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 83 పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉ ఒడేందుకు సీఐ స్థాయి అధికారితో మొబైల్ పార్టీని ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రం లోపల సహాయకులుగా ఉన్న సిబ్బందిని కూడా ఒక గంట గమనిస్తూ ఉ ఒడి ఎలాంటి చట్ట విరుద్ద ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత చీఫ్ సూపరిండెంట్ లదే అని గుర్తు చేశారు. ఉదయం 7 గంటలకు చీఫ్ సూపరిండెంట్ మరియు సంబంధిత పోలీసు అధికారి పరీక్షా కేంద్రానికి చేరుకొని, అన్ని పరీక్ష గదుల యొక్క కిటికీలు, డెస్కు, వాష్ రూమ్లు లను సూక్ష్మంగా, క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. ఆ తర్వాతనే పరీక్షల నిర్వహణ సిబ్బందిని కూడా పూర్తిగా తనిఖీ చేసిన పిమ్మట, పరీక్షా కేంద్రం లోపలికి అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోకి విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది, అధికార యంత్రాంగానికి కూడా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మొదలగు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదన్నారు. ఉదయం 9 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రం లోనికి అనుమతి లేదు. కావున దయచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకనగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంటుంది కాబట్టి దయచేసి నిర్దేశిత సమయంలో గా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు.

# మార్గదర్శి మేనేజర్లు, అధికారుల ఇళ్లలో సీఐడీ సోదాలు



అమరావతి: మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీ నిధుల మళ్లింపు వ్యవహారంలో ఏపీ వ్యాప్తంగా సీఐడీ తనిఖీలు చేపట్టింది. మార్గదర్శి మేనేజర్లు, కీలక అధికారుల ఇళ్లలోనూ సీఐడీ సోదాలు జరుగుతున్నాయి.కాగా, చిట్‌ఫండ్ చట్టాన్ని ఉల్లంఘించి ఖాతాదారుల సొమ్ము మళ్లింపు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు శనివారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్నారు. విజయవాడ మార్గదర్శి మెయిన్ బ్రాంచ్‌లో మేనేజర్ శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సీఐడీ అధికారులు విచారణ చేపట్టారు.ఇక, గతంలోనూ సీఐడీ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే, నిధుల మళ్లింపుపై సీఐడీకి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సీఐడీకి అందిన ఫిర్యాదు మేరకు అధికారులు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు.

# 15 నుంచి ఒంటిపూట బళ్లు



విజయవాడ, హైదరాబాద్, మార్చి 11, ఏపీలో ఒకవైపు ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నాయి. రాష్ట్రంలో ఇంత ఎండల్లోనూ చిన్న పిల్లలు ఉదయం నుంచి సాయంత్రం వరకూ బడుల్లోనే అవస్థలు పడుతున్నారు. అయినా ఒంటిపూట బడులపై ఏపీ పాఠశాల విద్యాశాఖ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్న నేపథ్యంలో ఏపీలోనూ మార్చి 15 నుంచే ఒకపూట బడులు నిర్వహించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు ఊ3ఔ2 వైరస్ హడలెత్తిస్తోంది. దీంతో అనారోగ్యంతో ఉన్న పిల్లలను స్కూళ్లకు పంపొద్దని విద్యాశాఖ తల్లిదండ్రులను కోరింది.గతేడాది తెలంగాణలో మార్చి 15 నుంచే ఒంటిపూట బడులు నిర్వహించగా.. ఏపీలో మాత్రం ఏప్రిల్ 4 నుంచి ఒంటిపూటబడులు ప్రారంభమయ్యాయి. ఎందుకంటే.. ఆ సంవత్సరంలో పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ..ఈ ఏడాది అలాంటి సమస్య లేకున్నా.. గతేడాది మాదిరిగానే ఏప్రిల్ 4 నుంచి ఒంటి పూట బడులు ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లేదా మార్చి చివరి వారంలో పాఠశాలలకు ఒకపూట బడులు నిర్వహంచే అవకాశాలు కూడా లేకపోలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒంటిపూట బడుల్లో తరగతులు ఉదయం 7.30 నిమిషాల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏపీలో ఏప్రిల్ 30 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండే అవకాశం ఉంది. అంటే విద్యార్థులకు 43 రోజులపాటు వేసవిసెలువులు ఉంటాయి.తెలంగాణలో ఇలా..తెలంగాణ పాఠశాల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒంటి పూట బడులు నిర్వహించాలని నిర్ణయించింది. పగలు ఎండ దంచి కొడుతుంది. అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు అత్యధికంగా నవెూదవుతున్నాయి. స్కూల్స్‌లోని విద్యార్థులు వేడికి మరింత ఇబ్బంది పడుతున్నారు. ఇక ఒంటి పూట బడులకు సంబంధించి కూడా తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కూడా క్లారిటీ ఇచ్చింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో మార్చి రెండో వారం నుంచి స్కూల్స్ నగం పూటే నడుస్తాయని తెలిపింది. అంటే విద్యాశాఖ అధికారుల నుంచి వస్తున్న అనధికార సమాచారం ప్రకారం మార్చి 15వ తేదీ (బుధవారం) నుంచి తెలంగాణలో ఒంటి పూట బడులు ప్రారంభం అవ్వనున్నాయి. ఒక్క పూట బడులు సమయంలో ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నారు.

# చిత్తూరు జిల్లాలో ముగిసిన లోకేశ్ యువగళం

**40 రోజుల పాదయాత్రలో 22 కేసులు**


టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర జనవరి 27వ తేదీన కుప్పం నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. యువగళం పాదయాత్రకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బ్రహ్మరథం పడుతున్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించక ముందు నుంచి అనేక అడ్డంకులు ఎదురైనా విజయవంతంగా ప్రారంభించిన నారా లోకేశ్ పాదయాత్రను కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-1 నిబంధనల ప్రకారం లోకేశ్ తన పాదయాత్ర కొనసాగించాలని పోలీసుల నుంచి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పోలీసుల ఆంక్షల మేరకు నారా లోకేశ్ పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ నలభై రోజుల పాటు దిగ్విజయంగా



పాదయాత్రను కొనసాగించారు. అయితే రేపు, ఎల్లుండి లోకేశ్ పాదయాత్రకు విరామం ప్రకటించనున్నారు. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నలభై రోజులు పూర్తి చేసుకుని నలభై ఒకటో రోజున తంబళ్లపల్లె నియోజకవర్గంలో కొనసాగుతుంది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నందున రేపు, ఎల్లుండి పాదయాత్రకు నారా లోకేశ్ విరామం ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది. జనవరి 27వ తేదీన మొదలైన ఈ పాదయాత్ర నిన్నటితో నలభై రోజులు పూర్తి చేసుకుంది. ఈ క్రమంలో జోవో నెంబర్ -1 కు వ్యతిరేకంగా ప్రవర్తించారంటూ నారా లోకేశ్ పై 22 కేసులు నమోదు చేయడంతో పాటు మొత్తం 76 మంది టీడీపీ నేతలపై కేసులు నమోదు అయ్యాయి. ఇప్పటి వరకూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 13 నియోజకవర్గాలు పూర్తి చేసుకుని, అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో నలభై ఒకటో రోజు యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ పాల్గొంటున్నారు. నలభై రోజుల పాటు జరిగిన యువగళం పాదయాత్రలో మొత్తం 520 కిలోమీటర్ల మేర లోకేశ్ యువగళం పాదయాత్ర సాగింది. లోకేశ్, అచ్చెన్నాయుడుతో సహా 76 మందిపై పోలీసులు కేసులు పెట్టారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా పాదయాత్రకు నారా లోకేశ్ రేపు, ఎల్లుండి విరామం ప్రకటించారు. తిరిగి ఈ నెల 14వ తేదీన లోకేశ్ యువగళం పాదయాత్రను తిరిగి తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రారంభించనున్నారు. : చిత్తూరు జిల్లాలో ముగిసిన లోకేశ్ యువగళం, 40 రోజుల పాదయాత్రలో 22 కేసులుసీఎం జగన్ పాలనలో అందరూ బాధితులేనని నారా లోకేశ్ విమర్శించారు. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలో లోకేశ్ పాదయాత్ర కొనసాగుతుంది. అంగళ్లలో నారా లోకేశ్ చూసేందుకు ప్రజలు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. లోకేశ్ ను కలిసి అంగళ్లు నిర్వహిస్తున్న యువకులు, మహిళలు, వృద్ధులు తమ సమస్యలు చెప్పుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మహిళలు ఆవేదన చెందారు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేశారని పలువురు వృద్ధులు వాపోయారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక బెంగుళూరు వెళ్లి పనులు చేసుకుంటున్నామని అంగళ్లు నిర్వహిస్తున్న యువకులు అన్నారు. లోకేశ్ మాట్లాడుతూ.. జగన్ పెట్రోల్, డీజిల్ పై వేస్తున్న పన్నుల కారణంగానే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు తగ్గేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం జగన్ అడ్డగోలుగా పెంచిన అన్ని పన్నులు తగ్గిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 6 లక్షల పింఛన్లను వైసీపీ ప్రభుత్వం తొలగించిందని లోకేశ్ ఆరోపించారు. చివరికి చెత్త పన్ను కూడా పింఛన్ లో కట్ చేసే దారుణమైన ప్రభుత్వం వైసీపీదని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే బడా కంపెనీలు రాష్ట్రానికి వస్తాయన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపాకి తగిన గుణపాఠం చెప్పాలి: చంద్రబాబు

అమరావతి: ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైకాపాకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పి... తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు.ఎన్నికల్లో ప్రలోభాలు, బోగస్ ఓట్లతో వైకాపా అక్రమాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. జగన్ ప్రభుత్వం హక్కులను కాలరాస్తూ తమను ఎలా మోసం చేసిందో ఉద్యోగులు, టీచర్లు గుర్తించి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూంరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.”2014లో తెదేపా అధికారంలోకి వచ్చాక అనేక సవాళ్లను అధిగమించాం. క్లిష్ట పరిస్థితులు, సవాళ్లను అధిగమించి పెట్టుబడులు తీసుకొచ్చాం. నాడు ప్రభుత్వ,



ప్రైవేటు రంగంలోనే దాదాపు 10లక్షల ఉద్యోగాలు ఇచ్చి యువత భవితకు బాటలు వేశాం. నేడు ప్రభుత్వ టెర్రరిజంతో పరిశ్రమలు పారిపోయి.. నిరుద్యోగం పెరిగిపోయింది. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ గురించి ప్రభుత్వం ఎలా మోసం చేసిందో అంతా గ్రహించాలి. నాడు విభజన కష్టాలు ఉన్నా ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. నేడు ప్రభుత్వ ఉద్యోగులకు అడిగినంత ఫిట్‌మెంట్ కాదు కదా.. కనీసం ఏనెల జీతం ఆ నెల ఇచ్చే పరిస్థితి కూడా లేదు. టీచర్లకు లిక్కర్ షాపుల వద్ద డ్యూటీలు వేసిన ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో టీచర్లు బుద్ధి చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికల తరహాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పెద్ద ఎత్తున అక్రమాలకు, ఫోర్జరీలకు వైకాపా తెరతీసింది. దొంగ అడ్రస్‌లు, ఫేక్ సర్టిఫికెట్లు పెట్టి నిరక్షరాస్యులను పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేశారు. ఒక్క తిరుపతి నగరంలోనే 7వేలకు పైగా దొంగ ఓట్లు చేర్పించారు” అని చంద్రబాబు ధ్వజమెత్తారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం.. పీడీఎఫ్‌తో ఒక అవగాహనకు వచ్చిందన్నారు. పట్టభద్రుల స్థానాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపాకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి.. రెండో ప్రాధాన్య ఓటు పీడీఎఫ్ అభ్యర్థులకు వేయాలని ప్రజలను, తెలుగుదేశం మద్దతుదారులను కోరారు. ఇదే సందర్భంలో పీడీఎఫ్ అభ్యర్థులకు ఓటు వేసిన ఓటర్లను వారి రెండో ప్రాధాన్య ఓటు తెదేపాకు వేయాలని సూచించారు. ఓటు చీలిపోవడం ద్వారా దుర్మార్గమైన వైకాపా ఎట్టి పరిస్థితుల్లోను గెలవడానికి వీలు లేదని ఆయన తేల్చి చెప్పారు. అందుకే రెండో ప్రాధాన్య ఓటు విషయంలో పరస్పర మార్పిడి జరగాల్సి ఉందన్నారు. పతనం అంచులో ఉన్న రాష్ట్ర పునర్నిర్మాణానికి బాధ్యతతో, చైతన్యంతో ఓటు వేసి అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో ఫేక్ ఓటర్ల కలకలం

విజయవాడ, మార్చి 11, ఆంధ్రప్రదేశ్‌లో టీచర్స్, గ్రాడ్యుయేట్స్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. రెండు టీచర్స్, మూ?డు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నికలకు జరుగుతున్నాయి. ఎన్నికలు హోరాహోరీగా జరుగుతున్నాయి. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి పెద్ద ఎత్తున ఫేక్ ఓట్ల ఆరోపణలు వస్తున్నాయి. విపక్ష పార్టీలకు చెందిన నేతలు ఈ నకిలీ ఓటర్ల విషయాన్ని సాక్ష్యాలతో సహా మీడియా ముందు చూపిస్తున్నారు. అధికార పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీనిపై ఎన్నికల సంఘం ఇంకా అధికారికంగా ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. కానీ రాజకీయ పార్టీలు మాత్రం ఈ దొంగ ఓట్లపై విస్తృతంగా ఉద్యమం చేస్తున్నాయి. తిరుపతిలో వేలల్లో దొంగ ఓట్లు ఉన్నాయని టీడీపీ , బీజేపీ నేతలు చెబుతున్నారు. ఒకే వ్యక్తికి అనేక మంది తండ్రుల పేర్లు పెట్టి ఓటు నమోదు చేయడం.. ఒకే మహిళకు అనేక మంది భర్తల పేర్లు పెట్టి ఓట్లు నమోదు చేయడం వంటివి బయటపడ్డాయి. అలాగే వైఎస్‌ఆర్‌సీపీ ఆఫీస్ తో పాటు అసలు పట్టభద్రులే లేని ఇంటి నెంబర్‌తో పెద్ద ఎత్తున ఓట్లు నమోదు కావడం సంచలనంగా మారింది. ఆధారాలతో వీటిని విపక్ష నేతలు బయట పెడుతున్నారు. అడ్డదారుల్లో గెలిచేందుకు అధికార పార్టీ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల సాయంతో ఇలాంటి దొంగ ఓట్లను సృష్టించిందన్న ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణల విషయంలో ఎన్నికల సంఘం ఇంకా అధికారికంగా స్పందించలేదు. తాను న్యాయపోరాటం అయినా చేస్తామని విపక్ష పార్టీలు అంటున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడం అంటే.. సాధారణ ఎన్నికల్లో మీట నొక్కినట్లుగా ఉండదు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లోనే ఇరవై వేల వరకూ చెల్లని ఓట్లు తేలాయి. అంటే.. ఓటు వినియోగం విషయంలో ఎంత గందరగోళం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అలాగే కౌంటింగ్ విషయంలోనూ అంతే. మెజార్టీ ఓట్లు వచ్చిన వారిని విజేతగా ప్రకటించరు. యాభై శాతం ఓట్లు తెచ్చుకుంటేనే గెలుపు. 50 శాతం ఓట్లు రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తప్పనిసరి అవుతుంది. 2017 లో జరిగిన ఎన్నికలలో రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికలను ఉదాహరణ గా తీసుకోవాలి. అప్పుడు పట్టభద్రుల కోటా ఎం ఎల్ సీ పదవికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 1,55,711 ఓట్లు పోలయ్యాయి. అందులో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపాలరెడ్డి కి మొదటి ప్రధాన్యతా క్రమంలో 50 శాతం కన్నా తక్కువగా 65,889 ఓట్లు లభించాయి. అప్పుడు రెండో ప్రాధాన్యత కింద వచ్చిన 1,998 ఓట్లు కలపడంతో ఆయన గెలుపొందారు. దీన్ని బట్టి ఎం ఎల్ సి ఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటు విలువ ఎంతో అర్థం అవుతుంది. ఈ నెల 13వ తేదీన రాయలసీమ తూర్పు, పశ్చిమ శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయుల కోటా సీట్ల విషయం లో మొదటి ప్రాధాన్యత ఓటుకు దీటుగా రెండో ప్రాధాన్యత ఓటు విలువ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పోటీదారులు ఎందరున్నా బలబలాల కోణంలో లో పట్టభద్రుల కోటా సీటుకు వై ఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం, ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీ డీ ఎఫ్ ) అభ్యర్థులకు నడుమ హోరాహో?రీ పోరు జరగ నున్నది.

# సంపాదకీయం

ఆదివారం 12-03-2023

## ఈడీ అంటే భయం ఎందుకు

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈడీ చర్చనీయాంశం అవుతుంది. ఎందుకంటే ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఏపీ, తెలంగాణ, ఢిల్లీ రాజకీయ నాయకులను కుదిపేస్తోంది. నేతలకు వరుసగా నోటీసులు ఇచ్చి ఈడీ విచారణ కొనసాగిస్తోంది. సాధారణంగా రాజకీయ నాయకులు.. ఏం చేస్తావో చేసుకో.. ఏ కేసులకు భయపడేది లేదు అంటుంటారు. అలాంటి వారు కూడా ఈడీ అనగానే కాస్త వెనకడుగు వేయడం ఖాయం. ఈడీ పేరు చెప్పగానే... ప్రముఖ వ్యక్తులు అయినప్పటికీ వణికిపోతుంటారు. సిబిఐ, ఐటి ఇతర సంస్థల కంటే ఈడీ ఎందుకింత పవర్ ఫుల్..! అసలు ఈడీ అధికారాలు ఏంటి..? ఈడీ కేసు నమోదైతే జైలుకు వెళ్లాల్సిందేనా..? వంటి ఇంట్రెస్టింగ్ విషయాలు ఇక్కడ సవివరంగా తెలుసుకుందాం. ఈడీ అంటే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్..! ఇది ప్రధానంగా రెండు చట్టాలపై పని చేస్తుంది. ఒకటి ఫెమా.. మరోకటి పిఎంఎల్యే. ఫెమా అంటే ఫారిన్ ఎక్స్ చెంజ్ మేనేజ్మెంట్ యాక్ట్ -1999. ఇది సివిల్ చట్టం. ఫెమా లో ఫారెన్ ఎక్సేంజ్ కరెన్సీలో అవకతవకలు జరిగితే కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటారు. పిఎంఎల్యే అంటే ప్రివెన్షన్ ఆఫ్ మనీ ల్యాండరింగ్ యాక్ట్ -2002. ఇది క్రిమినల్ చట్టం. ఇందులో భాగంగా చట్టబద్ధంగా కాకుండా అక్రమంగా డబ్బులు సంపాదించి.. చట్టానికి దొరకకుండా బ్లాక్ మనీని వైట్ మనీగా చేసుకునే వారిని టార్గెట్ చేస్తారు. అలా అక్రమంగా సంపాదించిన ఆస్తుల్ని.. ప్రభుత్వానికి అటాచ్ చేయడం ఈడీ మెయిన్ డ్యూటీ. కోర్టు పర్మిషన్ లేకుండా ఎవరి ఆస్తులనైనా ఈడీ అటాచ్ చేయవచ్చు. దేశంలో మరే ఏజెన్సీకి ఈ అధికారం లేదు. కోర్టు పర్మిషన్ లేకుండా ముందస్తు సమాచారం లేకుండా దేశంలో ఎవరి ఇంట్లో, ఆఫీస్ లో నైనా రైడ్స్ చేయవచ్చు. సిబిఐ గానీ, ఇతర పోలీసులు డిపార్ట్ మెంట్స్ గానీ విచారణలో ఉన్నవారితో స్టేట్మెంట్స్ తీసుకుంటారు. కానీ.. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం.. ఆ స్టేట్ మెంట్స్ లను కోర్టులో సాక్ష్యాలుగా పరిగణించరు. అంటే.. నిందితులు చెప్పిన స్టేట్ మెంట్ కు మళ్లీ పోలీసులు సాక్ష్యాలు చూపించాలి. ఈడీకి అలా కాదు. పిఎంఎల్యే సెక్షన్ 50 అండర్2 ప్రకారం.. ఈడీ ఎవరి స్టేట్మెంట్ ఐన రికార్డు చేసిందనుకోండి, అది కోర్టులో సాక్ష్యంగా తీసుకుంటారు. ఒకవేళ.. ఆ వ్యక్తి తప్పుడు స్టేట్ మెంట్ ఇచ్చారనుకోండి. మళ్లీ అతడి మీదే చర్యలు తీసుకుంటారు తప్ప ఈడీ అధికారులకు దీనితో ఏ సంబంధం ఉండదు. సాధారణంగా చట్టం ఏం చెబుతోంది... నేరం రుజువు కానంత వరకు ఎవరైనా నిర్దోషిగా ఉంటారు..! అంటే ఉదాహరణకు నవీన్ అనే వ్యక్తి ఒకరిని హత్య చేశాడు అని కేసు నమోదు చేస్తే.. పోలీసులు, ప్రాసిక్యూషన్ అది నవీనే చంపాడు అని సాక్ష్యాలన్ని కోర్టు ముందు పెట్టేవరకు... నవీన్ అమాయకుడే. ఆ సాక్ష్యాలు సంపాదించడానికి పోలీసులకు నానా ఇబ్బందులు ఉంటాయి. కానీ.. ఈడీలో అలా కాదు. రివర్స్ లో ఉంటుంది. మీరు నిర్దోషి అని నిరూపించబడే వరకు మీరు దోషే! ఉదాహరణకు రమేష్ అనే వ్యక్తి అక్రమంగా 10 కోట్ల రూపాయలు సంపాదించారనే ఆరోపణలు వచ్చాయనుకోండి. రమేష్ నా దగ్గర 5 కోట్లే ఉన్నాయి. అవి కూడా సక్రమంగా సంపాదించాను అని తనే నిరూపించుకోవాలి. లేకపోతే.. తప్పు చేసినట్లే లెక్క. ఇక్కడ తాను నిర్దోషి అని నిరూపించుకనే బాధ్యత, బరువు రమేష్ పైనే ఉంటుంది. ఈడీ అధికారులపై అనవసర టెన్షన్ ఉండదు. ఈడీ మోపే ఆరోపణలకు నిర్దోషి అని నిరూపించుకోవడానికి తల ప్రాణం తోకలోకి వస్తుంది. అందుకే.. ఈడీ కేసులంటే నేతలతో పాటు ఇతర రంగాలకు చెందిన సెలబ్రిటలు సైతం భయపడుతుంటారు. సూపర్ పవర్స్ వల్లే ఈడీ కేసులంటే భయపడిపోతుంటారు. అందుకే.. ఈ మధ్య కాలంలో సిబిఐ కంటే ఈడీ పైనే నజర్ ఎక్కువైంది.

# వైసీపీకి రాజీనామా చేసిన టీవీ



ఏలూరు, మార్చి 11, ఏపీలో అధికార పార్టీ వైసీపీకి మరో షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు వైసీపీకి రాజీనామా చేశారు. 2009లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుంచి గతంలో టీడీపీ నుంచి గెలుపొందిన ఆయన ఎమ్మెల్యేగా సేవలు అందించారు. అనంతరం వైసీపీలో చేరారు. అయితే తనకు పార్టీలో అంత ప్రాధాన్యత లేదని టీవీ రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించిన ఆయన తన రాజకీయ భవితవ్యం ఏంటన్నది వెల్లడించలేదు. నిడదవోలులో జరిగిన ఓ కేసులో ఇరుక్కోవడంతో రాజకీయంగా ఆయనకు దెబ్బ తగిలింది. అనంతరం జరిగిన పరిణామాలతో ఆయనకు 2014లో టీడీపీ నుంచి టికెట్ రాలేదు. అయినా కేఎస్ జవహర్‌కు మద్దతుగా ప్రచారం చేసి పార్టీ విజయానికి తన వంతుగా పాటు పడ్డారు టీవీ రామారావు. 2019లో జరిగిన ఎన్నికల్లోనూ టీడీపీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. దీంతో చేసేదేమీ లేక తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి అధికార పార్టీ వైసీపీలో చేరారు. 2019లో జగన్ సమక్షంలో ఫ్యాన్ గుర్తు పార్టీ వైసీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో కొవ్వూరు నుంచి పోటీ చేసిన వైసీపీ అభ్యర్థి తానేటి వనిత (హోం మంత్రి)కు మద్దతుగా ప్రచారం చేసి ఆమె విజయంలో కీలకపాత్ర పోషించారు. అయితే పార్టీలో ప్రాధాన్యత ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వైసీపీకి గుడ్ బై చెప్పారు. మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు మీడియాతో మాట్లాడుతూ.. ఇన్ని రోజులు తనకు మద్దతుగా నిలిచిన వైసీపీ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పరంగా తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించానన్నారు. తానేటి వనితకు మద్దతుగా పనిచేశానని చెప్పారు. కానీ పార్టీ కోసం ఎంతగానో శ్రమించిన తనకు పదవి ఇచ్చి గౌరవించాలని పలుమార్లు కోరినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పదవి సైతం తనకు ఏవీ ఇవ్వలేదు. అంటే పార్టీకి తనకు అవసరం లేదా, లేక పార్టీలో తనకు ప్రాధాన్యత లేదా అని భావించి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సాధారణంగా పార్టీ మారితే వారిమీద వీరి మీద వ్యాఖ్యలు చేస్తారని, కానీ అలాంటి పని చేయనన్నారు. పార్టీకి తాను అవసరం లేదని, అందుకే పదవులు ఇవ్వడం లేదా అని యోచించినట్లు చెప్పారు. తనకు సైతం ఆర్థికంగా అవసరాలు ఉన్నాయని, తన భార్యకు ఆపరేషన్ చేయించాల్సి ఉందని, కానీ తన ఆర్థిక పరిస్థితి అందుకు సహకరించడం లేదని వాపోయారు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు. గత కొన్ని నెలలుగా తాను పార్టీ మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, అయితే తాను ఎంతగానో ఆలోచించి ఆవేదనతో వైసీపీని వీడుతున్నట్లు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జనసేన నేతలతో టచ్ లో ఉన్నారని, ఆ పార్టీలో చేరుతున్నారా అని మీడియా రామారావును ప్రశ్నించింది. తాను ఏ నేతను కలవలేదని, ఒకవేళ ఎవరైనా తాను కలిసినట్లయితే ఫొటోలు బయటకు వచ్చేవి అని బదులిచ్చారు. తన మద్దతుదారులు, తనను నమ్ముకున్న వారికి కనీసం చిన్న పనులు చేయించలేకపోతున్నానని, వారికి అండగా ఉండలేకపోతున్నాననే కారణంగా అధికారపార్టీకి రాజీనామా చేసినట్లు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు వివరించారు.

# కడప సెగ్మెంట్ లో పోరాటం

కడప, మార్చి 11, కడప సెగ్మెంట్‌లో పట్టుకోసం అధికార, విపక్షాలు ఎప్పుడూ పోరాటం చేస్తుంటాయి. కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మైనారిటీ ఓటర్ల తర్వాత బలిజ, రెడ్డి సామాజికవర్గ ఓటర్లు ఎక్కువ. మూడు దశాబ్దాలుగా ఇక్కడ మైనారిటీ అభ్యర్థులదే గెలుపు. అది కాంగ్రెస్ అయినా.. టీడీపీ అయినా.. ఇప్పుడు వైసీపీ అయినా.. ముస్లిం అభ్యర్థులే ఎమ్మెల్యేలు. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న అంజాద్ బాషా సైతం కడప ఎమ్మెల్యేనే. 1994-99 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఖలీల్‌భాషా కడప ఎమ్మెల్యే. 2004 నుంచి 2014 వరకు కడప టికెట్‌ను ముస్లింయేతర అభ్యర్థులకు టికెట్ ఇచ్చింది టీడీపీ. 2019లో మాత్రం అమీర్‌బాబును పోటీ చేయించింది. ఇప్పుడు 2024లో టీడీపీ ఏం చేస్తుంది అన్నదే ప్రస్తుతం ప్రశ్న. ఈ నియోజకవర్గంలో వైసీపీ బలంగా కనిపిస్తోంది. వైఎస్ ఫ్యామిలీ ప్రభావం కూడా ఎక్కువే. అయినప్పటికీ కడపలో పాగా వేయడానికి టీడీపీ అనేక ప్రయోగాలు చేస్తోంది. గత ఎన్నికల్లో ఓడిన అమీర్‌బాబు నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఉన్నప్పటికీ ఆయనకు మళ్లీ టికెట్ ఇస్తుందా అనేది పార్టీ వర్గాల్లో నెలకొన్న డౌట్. ఈ సీటును టీడీపీలో పలువురు నేతలు ఆశిస్తుండటమే ఆ అనుమానానికి కారణం. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి తన కుటుంబానికి కడప అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరుతున్నారట. తన భార్యను పోటీ చేయించే ఆలోచనలో శ్రీనివాసుల రెడ్డి ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో గుర్తింపు పొందిన లక్ష్మీరెడ్డి కుటుంబం సైతం అసెంబ్లీ టికెట్ ఆశిస్తోందట. పార్టీ పెద్దల చెవిలోనూ ఓ మాట వేసినట్టు సమాచారం. ఇంతలోనే కమలాపురం టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి పేరు కూడా కడప టీడీపీ వర్గాల చర్చల్లో నలుగుతోంది. కమలాపురంలోనే కాకుండా కడపలోనూ తమకు అనుకూల వర్గాలు ఉన్నాయని.. రాజకీయంగా వ్యాపారపరంగా బలమైన సంబంధాలు ఉండటంతో పుత్తా గట్టిగానే పట్టుబడుతున్నారట. హైకమాండ్‌పై ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. ముస్లింయేతర నాయకుల నుంచి వస్తున్న ఒత్తిళ్లపై టీడీపీ హైకమాండ్ ఏటు తేల్చుకోలేక పోతోందట. రాష్ట్రంలో ఏ నియోజకవర్గం నుంచి కూడా కడప తరహాలో లాబీయింగ్ లేదన్నది పార్టీ వర్గాల మాట. కడప నుంచి ఎవరైనా పార్టీ నేతలు వస్తే.. వాళ్లు టికెట్ కోసం వచ్చారేమోనని అనుమనించి అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి జంకుతున్నారట. మరి.. ఈ ఒత్తిళ్ల మధ్య కడప సీటు విషయంలో టీడీపీ పెద్దలు ఏం చేస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# అవినాష్... అడ్డంగా దొరికిపోయాడా



కడప, మార్చి 11,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ చిన్నాన్న, మాజీ మంత్రి వైయస్ వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి.. సీబీఐ విచారణకు హాజరయ్యారు. అయితే అంతకు ముందు రోజు ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి.. రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఈ హత్య కేసులో సీబీఐ తనను విచారించే సమయంలో ఆడియో, వీడియో రికార్డ్ చేయాలని... అదేవిధంగా 160 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చారని.. ఈ నేపథ్యంలో ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలంటూ న్యాయస్థానాన్ని వైయస్ అవినాష్ రెడ్డి కోరారు. ఈ హత్య కేసులో అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందా? అడ్డంగా దొరికిపోయారా? అనే సందేహాలు వ్యక్తమవుతోన్నట్లుగా ఉందని.. ఆ క్రమంలో ఆయనలో భయం వ్యక్తమవుతోన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందనే ఓ చర్చ పొలిటికల్ సర్కిల్‌లో జోరందుకుంది. మరోవైపు... వివేకా కుమార్తె సునీత సైతం తెలంగాణ హైకోర్టుకు ఆశ్రయించారు. అవినాష్ రెడ్డి పిటిషన్‌లో తనను ఇంప్లిడ్ చేయాలని కోరారు. దీంతో అవినాష్ రెడ్డిని సీబీఐ ఏం విచారిస్తుందో ఏమో కానీ.. ఈ అంశంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చే ఆదేశాలపైనే అందరు తీవ్ర ఆతృతతో ఎదురు చూస్తున్నారు. వైయస్ వివేకా హత్య జరిగిన సమయంలో నాటి ప్రతిపక్ష నేత జగన్ పులివెందుల్లో వివేకా కుమార్తె వైయస్ సునీత సమక్షంలో చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడడం.. దీంతో తన తండ్రి హత్య కేసులో నిందితులు ఎవరో తెల్చే విధంగా చర్యలు తీసుకోవాలంటూ సోదరి వైయస్ సునీత, సోదరుడు ప్లస్ ముఖ్యమంత్రి జగన్ వద్దకు వెళ్లి.. కోరడం.. ఆ క్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలతో ఖిన్నురాలై ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలవడంతోపాటు ఈ కేసును సీబీఐకి అప్పగించాలంటూ ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించడం... అలా ఈ కేసు సీబీఐ చేతుల్లోకి వెళ్లడం.. ఆ తర్వాత వైయస్ వివేకా కారు మాజీ డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారి... ఈ హత్య కేసులో పాత్రధారులు, సూత్రధారుల పేర్లు సీబీఐకి వెల్లడించడంతోపాటు ఈ కేసుకు సూపారీ కింద 40 కోట్ల రూపాయిలు చేతులు మారినట్లు పేర్కొనడం.. అనంతరం ఈ హత్య కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోవడం.. అలాంటి ఒకానొక సమయంలోవైఎస్ వివేకా కుమార్తె సునీత, అల్లుడు ఎన్ రాజశేఖరరెడ్డిలే ఈ హత్య చేయించారంటూ ఆరోపణలు ఎదుర్కోవడం.. అలాగే సీబీఐ అధికారులపై ఎదురు కేసులు పెట్టేందుకు ప్రయత్నాలు జరగడం.. అదే విధంగా సీబీఐ అధికారుల కారు డ్రైవర్‌ను కడప వదిలి వెళ్లాలంటూ ఆగంతకులు బెదిరించడం.. మరోవైపు ఈ హత్య కేసుతో సంబంధం ఉన్న వారు ఒక్కొక్కరుగా మరణిస్తూ ఉండడం.. సరిగ్గా ఆ సమయంలోనే కడప సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ మారడం... అదే సెంట్రల్ జైల్‌లో ఉన్న వైయస్ వివేకా హత్య కేసులో నిందితులకు ప్రాణానికి హాని ఉందంటూ ... ప్రతిపక్ష టీడీపీ రంగంలోకి దిగి.. వరుసగా ప్రెస్ మీట్లు పెట్టి ఆరోపణలు గుప్పించడం.. జగన్ ప్రభుత్వం సదరు జైలు సూపరింటెండెంట్‌ను బదిలీ చేయడం.. ఆ తర్వాత వివేకా హత్య కేసు దర్యాప్తు ఒకానొక దశలో ఆగిపోవడం.. దాంతో వివేకా కుమార్తె సునీత మళ్లీ రంగంలోకి వచ్చి.. తన తండ్రి హత్య కేసు దర్యాప్తు.. మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించడం.. అలా ఈ కేసు... తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయడం.. ఆ తర్వాత ఈ కేసు దర్యాప్తు ముమ్మరం కావడం... ఆ క్రమంలో అవినాష్ రెడ్డికి సీబీఐ నోటీసులు జారీ చేయడం.. అలా విచారణకు హాజరైన అవినాష్ కాల్ డేటాపై సీబీఐ దృష్టి సారించి.. వివేకా హత్య జరిగిన సమయంలో.. అంతకు ముందు.. ఆ తర్వాత ఫోన్ కాల్స్ వెళ్లిన జాబితాలో ఉన్న వారి పేర్లను పరిశీలించడం.. ఆ క్రమంలో రెండు నెంబర్లకు పలుమార్లు ఫోన్ కాల్స్ వెళ్లినట్టు గుర్తించిన సీబీఐ అధికారులు ఆ నెంబర్లపై ప్రశ్నల వర్షం కురిపించడం.. అలా నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు వైయస్ జగన్ భార్య వైయస్ భారతీ పీఏ నవీన్ పేర్లు బయటకు రావడం.. వారిద్దరికి వెంటనే సీబీఐ నోటీసులు ఇవ్వడం.. ఈ ఇద్దరిని కడపలో సీబీఐ అధికారులు ప్రశ్నించడం.. ఆ తర్వాత అవినాష్ రెడ్డిని మళ్లీ సీబీఐ విచారణకు రావాలని పిలువడం.. అలా పిలిచిన 10 రోజులకే మరోసారి ఈ కేసు విచారణకు రావాలంటూ వైయస్ అవినాష్ రెడ్డితోపాటు ఆయన తండ్రి వైయస్ భాస్కరరెడ్డికి నోటీసులు జారీ చేయడం.. అలా వైయస్ భాస్కర్ రెడ్డి కడప జైలుల్లో మార్చి 12న విచారణకు హాజరుకానున్నారు. ఈ వివేకా హత్య కేసులో ఈ మొత్తం ఎపిసోడ్‌లో తెరచాటు సూత్రదారులు ఎవరు అనేది ఇప్పటికే సీబీఐకి క్లియర్ కట్‌గా అర్థమైందని.. ఈ విషయం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి కూడా అర్థమైందని అందుకే తెలంగాణ హైకోర్టును అంత కంగారుగా ఆశ్రయించారనే ఓ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో దూసుకుపోతోంది.

## ఉప్పు సత్యాగ్రహం ప్రారంభమైంది ఈ రోజు నుండే

ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. ఉప్పు పన్నుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సరం పాటు కొనసాగింది. భారతదేశంలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. దీన్ని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగపడింది.

# వైసీపీలోకి ఆకుల

విజయవాడ, మార్చి 11,బెజవాడ వైసీపీలో ఓ సంఘటన జరిగింది. వైసీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ పుట్టిన రోజు వేడుకలకు వెళ్లిన మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్.. ఎమ్మెల్యే సామినేని ఉదయభానులు నువ్వెంత అంటే నువ్వెంత అనుకున్నారు. అక్కడితో ఆగకుండా.. ఉదయభాను మీదకు వెల్లంపల్లి దూసుకెళ్లారనే చర్చ కూడా అప్పట్లో నడిచింది. ఈ గొడవంతా బెజవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత ఆకుల శ్రీనివాస్ గురించే. ఆకుల శ్రీనివాస్ వెస్ట్ నియోజకవర్గంలో మొన్నటి వరకు వెల్లంపల్లికి వైరివర్గంగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో తన శత్రువుగా ఉన్న ఆకుల శ్రీనివాస్‌ను వెంటపెట్టుకుని సీఎం వద్దకు ఎందుకెళ్లారని ఉదయభానుతో మాజీ మంత్రి గొడవకు దిగారని ప్రచారం జరిగింది. సీన్ కట్ చేస్తే.. అదే ఆకుల శ్రీనివాస్‌ను వెల్లంపల్లినే స్వయంగా వెంటపెట్టుకుని సీఎం వద్దకు తీసుకెళ్లి.. వైసీపీలో జాయిన్ చేయించారు. ఇది బెజవాడ రాజకీయల్లో ఆసక్తికరకమైన చర్చకు కారణమైంది. అప్పటికీ.. ఇప్పటికీ తేడా ఏంటీ..? అనేదానిపై ఆరా తీస్తున్నారట. 2019లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచాక వెల్లంపల్లి తన నియోజకవర్గంలోని బలమైన సామాజిక వర్గాలుగా ఉన్న మైనారిటీలకు నామినేటెడ్ పదవులు, మహిళా నేతకు మేయర్ పదవిని ఇప్పించుకుని తనకు పోటీ లేకుండా చేసుకున్నారు. వెస్ట్ సెగ్మెంట్‌లో కాపు సామాజికవర్గం కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంది. ఆకుల శ్రీనివాస్ విషయంలో ఉదయభానుతో వెల్లంపల్లి గొడవ పడటంపై కాపు సామాజికవర్గం నేతల్లో మాజీ మంత్రిపై వ్యతిరేకత వచ్చిందట. కాపు సామాజికవర్గానికి చెందిన ఓం ఉదయభానుపై వెల్లంపల్లి దూకుడుగా ఎలా వెళ్తారని మండిపడ్డారట. దాంతో వెస్ట్ సెగ్మెంట్‌లో లేనిపోని జగడాలు వస్తాయని ఆందోళన చెందారట మాజీ మంత్రి. బెజవాడ వెస్ట్‌లో జనసేన పోటాపోటీగా కార్యక్రమాలు చేపడుతోంది. అవకాశం చిక్కితే వెల్లంపల్లిని ఎక్కడికక్కడ కార్నర్ చేస్తున్నారు ఇక్కడి జనసేన ఇంఛార్జ్ పోతిన మహేష్. జనసేనకు కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా మళ్లే అవకాశం ఉండడంతో.. ఇప్పుడు ఆ వర్గానికి చెందిన నేతతో కయ్యం వల్ల నష్టమే తప్ప లాభంలేదని వెల్లంపల్లి భావించారట. అందుకే ఆకుల శ్రీనివాస్‌ను స్వయంగా సీఎం జగన్ దగ్గరకు తీసుకెళ్లి పార్టీ కండువా కప్పించారని ప్రచారం జరుగుతోంది. ఆకుల ఎపిసోడ్‌ను అలాగే వదిలేస్తే.. ఆయనకున్న పరిచయాలతో వైసీపీలోని వేరే నియోజకవర్గ నేతల జోక్యం వెస్ట్‌లో పెరుగుతుందని ఆందోళన చెందారట. అందుకే చడీచప్పుడు లేకుండా సమస్యను పరిష్కరించుకున్నారని అనుకుంటున్నారు. మరి.. ఈ ఎత్తుగడ మాజీ మంత్రికి రాజకీయంగా ఏ మేరకు కలిసి వస్తుందో చూడాలి.

## 10 ఏళ్ల జనసేన..భారీ బహిరంగసభ

విజయవాడ, మార్చి 11, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాలుగు రోజులు పాటు పర్యటన షెడ్యూల్ ఖరరారైంది. 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనుండగా అంతకు మూడు రోజులు ముందు పవన్ షెడ్యూల్ ను ఫిక్స్ చేసుకున్నారు..జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు రోజుల షెడ్యూల్ ను పవన్ కళ్యాణ్ ఖరారు చేసుకున్నారు. మార్చి 12వ తేదీన పార్టీ నేతలతో కలసి పవన్ కళ్యాణ్ సమీక్షిస్తారు. అదే సమయంలో పార్టీలో కొందరు నేతలు, కార్యకరక్తల చేరికల కార్యక్రమాన్ని పార్టీ నాయకత్వం ప్లాన్ చేసింది.అంతే కాదు మధ్యాహ్నం నుంచి మరో కీలక సమావేశం పవన్ నిర్వహిస్తారు. చేగొండి హరి రామజోగయ్య ఆధ్వర్యాన కాపు సంక్షేమ సేన ప్రతినిధులతోనూ పవన్ సమావేశం అవుతారు. మార్చి 13వ తేదీన 11 గంటలకు ఆవిర్భావ సభ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. 14వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు మంగళగిరి కార్యాలయం నుంచి జనసేన ఆవిర్భావ సభకు బయలుదేరతారు. సాయంత్రం ఐదు గంటలకు మచిలీపట్నంలోని సభా ప్రాంగణానికి చేరుకుంటారు. పార్టీ శ్రేణులు ఆవిర్భావ సభ ఏర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికేందుకు, తాడిగడప.. పోరంకి, పెనమలూరు, పామర్రులో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గాల వారీగా ఇప్పటికే పార్టీ నాయకత్వం ప్రత్యేకంగా సమన్వయకర్తలను కూడ నియమించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాల నుండి ప్రతి నియోజవకర్గం నుండి నాయకులకు సమన్వయకర్తల బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు పార్టీ పబ్లిక్ అకౌంట్స్ కమిటి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు.జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే క్యాడర్ కోసం ప్రత్యేకంగా మరో కమిటిని కూడ జనసేన ఏర్పాటు చేసింది. తెలంగాణకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆహ్వానాలు, ఆతిథ్యం కోసం ఈ కమిటీ పని చేస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయిజనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభలో వారాహి వాహనం స్పెషల్ అట్రాక్షన్ గా నిలవనుంది. వారాహి వాహనంపై ప్రయాణిస్తూ పవన్ కళ్యాణ్ పార్టీ కేంద్రం కార్యాలయం నుంచి మచిలీపట్టణం సభకు వెళ్ళనున్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో వారాహి వాహనానికి స్పెషల్ క్రేజ్ వచ్చింది. ఎన్నికల ప్రచారం కోసం పవన్ ఇదే వాహనాన్ని వినియోగించనున్నారు. వారాహి వాహనం పై రాజకీయంగా విమర్శలు వచ్చిన క్రమంలో ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే వాహనం వారాహిని చూసేందుకు అభిమానులు ఎదురు చూస్తున్నారు. మరోవైపు 14వ తేదీన మంగళగిరి నుంచి విజయవాడ మీదగా మచిలీపట్టణంకు వెళ్ళే రూట్ లో ట్రాఫిక్ డైవర్షన్ పై పోలీసులు చర్యలు చేపట్టారు.

# అమరావతి రైలు కనెక్టివిటీ.....మరో ముందడుగు

విజయవాడ, మార్చి 11, అమరావతి.. ఆంధ్రుల కలల రాజధాని. 2015లో అమరావతి నగర నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఏపీ రాజధానిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. 217 చ.కి.మీ.ల విస్తీర్ణంలో అన్ని హంగులతో అభివృద్ధి చేయడానికి విజన్ తయారు చేశారు. రైతులను ఒప్పించి 30 వేల ఎకరాలకు పైగా భూ సమీకరణ చేశారు. అమరావతిలో రూ.40 వేల కోట్లకుపైగా అంచనాలతో టెండర్లు పిలిచారు. దాదాపు రూ.10వేల కోట్లు ఖర్చుపెట్టారు.చంద్రబాబు ప్రభుత్వం రూపొందించిన అమరావతి నగర డిజైన్లు ఆహా అనిపించాయి. దేశంలోని ఏ మహానగరానికీ తీసిపోని విధంగా ప్రజారాజధాని అమరావతి వస్తుందని రాష్ట్ర ప్రజలు భావించారు. తమ కలల రాజధాని కల సాకారం అవుతున్న దన్న ఆనందం రాష్ట్ర ప్రజలలో వ్యక్తమైంది. అయితే ఎప్పుడైతే 2019 ఎన్నికల అనంతరం జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చిందో.. అప్పటి నుంచి అమరావతి ప్రభ మసకబారింది. అప్పటి వరకూ కళకళలాడిన అమరావతి బోసిపోయింది. జగన్ సర్కార్ అక్కడ కొనసాగుతున్న నిర్మాణాలను ఆపేసింది. జగన్ సర్కార్ తీసుకొచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతి రాజధాని నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోయింది. భూ సమీకరణ, రూ.10 వేల కోట్లతో చేసిన పనులు.. వేలమంది శ్రామికుల నిరంతర శ్రమ.. నిష్ఫలంగా మిగిలిపోయాయి. రోడ్ల పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో.. అవి పూర్తిగా పాడైపోయాయి. రోడ్లను తవ్వి కంకర కూడా దోచుకెళ్లారు దుండగులు. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతుందా అన్న పరిస్థితి కనిపిస్తోంది. జగన్ సర్కార్ విశాఖ రాజధాని అంటూ అమరావతికి కనెక్టివిటీకి ప్రతిపాదించిన రైల్వే ప్రాజెక్టులను పట్టించుకో కపోయినా.. ఇప్పుడు రైల్వే శాఖ ఆ ప్రాజెక్టులను సొంతంగానే చేపట్టాలని నిర్ణయించింది. అమరావతి నూతన రైల్వే లైన్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చింది. విజయవాడ బైపాస్ రైల్వేలైన్ కింద దీన్ని రైల్వే శాఖ నిర్మించనుంది. తెలుగుదేశం హయాంలో కేంద్ర బడ్జెట్‌లో అమరావతి నూతన రైలు మార్గం సర్వేకు బడ్జెట్ కేటాయించారు. సర్వే ప్రక్రియను కూడా పూర్తిచేశారు. విజయవాడ -గుంటూరులను అమరావతి మీదుగా అనుసంధానంగా చేసేందుకు రూ.2800 కోట్ల అంచనా వ్యయంతో నూతన రైలు మార్గాన్ని ప్రతిపాదించారు. 2017-18 బడ్జెట్‌లో నిధులు కేటాయించారు.జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత మూలన పడిపోయింది. ఇప్పుడు ఏమైందో ఏమో కానీ అమరావతికి కనెక్టివిటీని పెంచేందుకు రైల్వే శాఖ నడుంబిగించింది. అమరావతి విషయంలో కేంద్రం ఇటీవల పార్లమెంటులో, కోర్టుకు ఇచ్చిన నివేదికలో అమరావతికి అనుకూలంగా కేంద్ర స్పందించడం, ఇప్పుడు రైల్వే శాఖ అమరావతి కనెక్టివిటీ విషయంలో అడుగు ముందుకు వేయడంతో రాష్ట్ర ప్రజలలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. అయితే ఇప్పటికీ జగన్ అమరావతి కాదు అనే అంటున్నారు. ఇటీవల విశాఖ వేదికగా జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ వేదికగా త్వరలో తాను విశాఖ నుంచి పాలన సాగించబోతున్నట్లుగా విస్పష్టంగా ప్రకటించారు. ఒక వైపు ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం కోర్టు పరిధిలో ఉండగా జగన్ ఇలా ప్రకటించడంలోని ఔచిత్యమేమిటన్న ప్రశ్న, మరో వైపు జగన్ ఇలా ప్రకటించడం కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందన్న వాదన ఉన్నాయి.అయినా వాటిని వేటినీ ఇసుమంతైనా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి, మంత్రులు విశాఖ రాజధాని అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనూ ఇటీవల పార్లమెంటు వేదికగా వైసీపీ ఎంపీ విజయసాయి ప్రశ్నకు కేంద్ర మంత్రి ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఏపీ రాజధాని అమరావతేనని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించడం జరిగిందనీ, దానిని మార్చాలంటే మళ్లీ పార్లమెంటులో చట్టం చేయాల్సిందేనన్న క్లారిటీ ఇచ్చారు. దీంతో జగన్ చెబుతున్నట్లుగా మూడు రాజధానులు, అమరావతి నుంచే పాలన సాధ్యమయ్యే అవకాశాలు లేవు. కేంద్రం ఇదే విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి కూడా తీసుకువెళ్లింది. ఈ నేపథ్యంలోనే అమరావతికి రైల్వే కనెక్టివిటీ విషయంలో రైల్వే శాఖ ఒక అడుగు ముందుకు వేయడం శుభపరిణామంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## ముస్లిం మైనార్టీల అభివృద్ధి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం

**వైఎస్ ఆర్ సి పి రీజినల్ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి**

విశాఖపట్నం ముస్లిం మైనార్టీల అభివృద్ధి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని విశాఖ,అనకాపల్లి, విజయనగరం జిల్లాల వైఎస్ ఆర్ సి పి రీజినల్ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి అన్నారు.విశాఖ పోర్ట్ స్టేడియం సమీ ప మైదానం లో వైసీపీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫారూఖి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల ఆత్మీ య సమావేశం జరిగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాం ధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి గా వై ఎస్ ఆర్ కాం గ్రెస్ పార్టీ బలపరచిన సీతంరాజు సుధాకర్ ను ముస్లిం మైనార్టీలందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలిసిం దిగా పిలుపునిచ్చారు.

## వైకాపా అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం ఓటర్లను ప్రలోభాలకు పాల్పడుతున్న వైసిపి అభ్యర్థి సీతం రాజు సుధాకర్పై కఠిన చర్యలు తీసు కోవాలని విశాఖ 78వ వార్డు కార్పొరేటర్ గంగారావు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటర్లకు వెండి నాణేలు పంచిపెట్టేందుకు దాచి పెట్టిన రూమును అధికారులు చూపించినా పట్టించు కోలేదని ఆరోపించారు. వెండివస్తువులు విశాఖ ఆర్కే బీచ్లోని మెజిస్టిక్ టవర్లో తన ఆఫీస్ అయిన 101 ప్లాట్లో స్టాక్ చేసిన విషయాన్ని అధి కారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్నారు. కంప్లైంట్ ఇచ్చిన మమ్మ ల్ని బలవంతంగా అపార్టుమెంట్ దగ్గర నుండి పోలీసులు బయటకు నెట్టేశార న్నారు.పట్టభద్రులందరూ వైసిపి తాయలాలను, డబ్బుపంపిణీని తిరస్కరించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడి, పీడీఎఫ్ అభ్యర్థి అయిన డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపిం చాలని 78వ వార్డు కార్పొరేటర్ గంగా రావు కోరారు.

## రెండేళ్లు తిరుపతి జూలోనే పులిపిల్లలు

కర్నూలు, మార్చి 11, నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామ శివార్లలో కనిపించిన నాలుగు కూనలను తల్లి దగ్గరకు చేర్చడానికి చేసిన ప్రయత్నాలు ఫలించని సంగతి తెలిసిందే. పులిజాడల్ని గుర్తించి కూనల్ని తల్లి గుర్తించేలా ఎన్‌క్లోజర్‌లో ఉంచినా కూనల చేరువలో పెద్ద పులి రాలేదు. ఫలితంగా అటవీ అధికారులు చేపట్టిన భారీ ఆపరేషన్ ఫెయిల్ అయిపోయింది. అయితే ఆ నాలుగు పులి కూనల్ని తిరుపతి జూకు తరలించిన అధికారులు.... వాటి బాగోగులను చూస్తున్నారు. అయితే ప్రస్తుతం వాటి పరిస్థితి ఏంటి..? ఎన్ని రోజుల తర్వాత అడవిలోకి వదులుతారు..? నాలుగు కూనలు కూడా ఆరోగ్యంగానే ఉన్నాయా..? అనే దానిపై అధికారులు పలు వివరాలను వెల్లడించారు.ప్రస్తుతం నాలుగు పులి కూనలు తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో ఉన్నాయి. శుక్రవారమే వీటిని తరలించారు. నిపుణల పర్యవేక్షణలో వాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. 50 రోజుల వయసున్న పులి కూనలను వైద్యుల పర్యవేక్షణలో సంరక్షిస్తామని జూ అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం ఇక్కడే వాటికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. పిల్లల వయసు... రెండేళ్లు వచ్చే వరకు జూలోనే ఉంటాయని వెల్లడించారు. స్వతహాగా వేటాడే స్థితికి చేరుకునే వరకు జూలోనే సంరక్షిస్తామని చెప్పారు. నాలుగు పులి పిల్లల్లో... మూడు పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉన్నాయన్నారు. ఇందులో ఒకదాని పరిస్థితి నీరసంగా ఉందని.. వైద్యసేవలు కొనసాగుతున్నాయని ప్రకటించారు.దొరికిన నాలుగు పులి పిల్లలను తల్లి వద్దకు చేర్చేందుకు అటవీ అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సోమవారం పులి కూనలు దొరికిన తర్వాత తల్లి పులి అచూకీ కోసం అటవీశాఖ విస్తృతంగా గాలింపు చేపట్టింది. బుధవారం సాయంత్రం రోడ్డు దాటుతున్న పులిని గొర్రెల కాపరి గుర్తించాడు. మరో ఆటో డ్రైవర్ కూడా దానిని చూడటంతో అటవీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. కూనలు దొరికిన పరిసర ప్రాంతాల్లోనే తిరుగుడుండటంతో అధికారులు సంబర పడ్డారు. పులి జాడ తెలియడంతో బుధవారం అర్ధరాత్రి పెద్దగుమ్మడాపురం సమీపంలోని అటవీ ప్రాంతానికి పిల్లలను తీసుకెళ్లిన అధికారులు ఎన్‌క్లోజరులో వాటిని ఉంచి నిరీక్షించారు. ఆరు బయట ప్రదేశం కావడం, పులి పిల్లలు భయపడుతుండటంతో అర్ధరాత్రి దాటిన తర్వాత బైర్లూటిలోని అటవీశాఖ అతిథి గృహానికి తీసుకొచ్చేశారు.రాత్రంతా పులి సంచరించిన ప్రాంతాల్లో కూనలను ఉంచి, కృత్రిమ శబ్దాలు చేస్తూ తల్లి పులి జాడ కోసం వెతికారు. మిగతా ప్రాంతాల్లో ట్రాప్ కెమెరా, ప్లగ్ మార్క్ ఆధారాలు సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇవేమి తల్లి పులి దృష్టిని ఆకర్షించలేదని అధికారలు వివరించారు. పులి జాడలు దొరకడంతో కూనల కథ సుఖాంతం అయ్యినట్లు భావించినా చివరకు నిరాశ తప్పలేదు.50 మందికిపైగా అటవీ అధికారులతో మొత్తం? 300 మంది సిబ్బందితో ఆపరేషన్ మదర్ టైగర్ కోసం వినియోగించినట్లు తెలిపారు. పులి అన్వేషణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించినట్లు వెల్లడించారు. దాదాపు 200 హెక్టార్లలో 40 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. నిపుణుల సూచనల మేరకు పులికూనలకు పాలు, సెరోలాక్ తో పాటు ఉడికించిన చికెన్ లివర్ ముక్కలను అందించారు. చివరిక ఆపేరషన్ ఫెయిల్ కావటంతోనే.... తిరుపతి జూకు తరలించారు.

## మంత్రులకు ఠంచనుగా జీతాలు

నెల్లూరు, మార్చి 11, ఏపీలో ప్రభుత్వోద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియదు. మూడో వారంలో కూడా వారు వేతనాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిందే. అయితే వేతనాల జాప్యానికి ప్రభుత్వం కరోనా కారణంగా ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులు సాకుగా చూపుతోంది. అయితే రాష్ట్ర మంత్రులకు మాత్రం ఠంచనుగా ఒకటో తేదీకల్లా వేతనాలు అందేస్తున్నాయి. మరి వారికి వేతనాలు చెల్లించడానికి సర్కార్ చెబుతున్న ఆర్థిక ఇబ్బందులు అడ్డురావా అని ఉద్యోగులే కాదు.. చేసిన పనులకు బిల్లులు రాని కాంట్రాక్టర్లు కూడా నిలదీస్తున్నారు. ఎదుటి వారికి నీతులు చెప్పే వారు ముందుగా దానిని పాటించాలని ఎవరైనా సరే భావిస్తారు. కానీ జగన్ సర్కార్ మాత్రం తాము చెప్పే కష్టాలూ, బాధలూ అన్ని ప్రజలకే కానీ మంత్రులకూ, ప్రభుత్వానికీ కాదని తన చేతల ద్వారా కళ్లకు కట్టినట్లు చూపుతోంది. కరోనా కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురై ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, డీఏలు ఇవ్వలేకపోతున్నామనీ, అంతే కాకుండా వారి న్యాయమైన సమస్యలను కూడా పరిష్కరించలేకపోతున్నామనీ బీద అరుపులు అరుస్తున్న జగన్ సర్కార్ తమ బీద అరుపులన్నీ ఉద్యోగుల జీతాల విషయంలోనే తప్ప మంత్రుల వేతనాల విషయంలో కాదని తేటతెల్లమైంది. ఈ విషయాన్ని ప్రభుత్వమే వెల్లడించింది. సమాచార హక్కు చట్టం కంద ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ కోరిన మేరకు ప్రభుత్వ సహాయ కార్యదర్శి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ హోదాలో ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో.. కరోనా కాలంలోనూ మంత్రులకు వేలనాలలో పైసా కోత లేకుండా ఠంచనుగా ఒకటో తేదీకల్లా వేతనాలు జమ అయ్యాయని పేర్కొన్నారు.ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల ఇంత వివక్ష, మంత్రుల పట్ల అంత అపేక్ష ఏమిటని సమాజిక మాధ్యమం సాక్షిగా నెటిజన్లు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులంటూ తమకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం మంత్రులకు మాత్రం ఠంచనుగా వేతనాలు ఎలా చెల్లించగలుగుతోందని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ మంత్రులకు ఏ తేదీలో జీతాలు చెల్లిస్తున్నారంటూ.. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ గత నెల 2న సమాచార హక్కు చట్టం కింద సాధారణ పరిపాల శాఖకు దరఖాస్తు చేశారు. దానికి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ హోదా ఉన్న ప్రభుత్వ సహాయ కార్యదర్శి ఈ నెల 1న సుంకర పద్మశ్రీకి లిఖిత పూర్వక సమాధానం పంపించారు. ఆ సమాధానం మేరకు ఏపీ మంత్రులందరికీ ప్రతి నెల ఠంచనుగా ఒకటవ తేదీనే ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోంది. గత ఏడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి వరకూ ఒకటవ తేదీనే మంత్రులకు జీతాలు చెల్లించామన్నది, అధికారి ఇచ్చిన లేఖ సారాంశం. ప్రభుత్వ అధికారి ఇచ్చిన లిఖిత పూర్వక వివరణను సుంకర పద్మశ్రీ మీడియాముఖంగా వెల్లడించడంతో ఈ విషయం బట్టబయలైంది.ఓ వైపు తమకు న్యాయబద్ధంగా రావలసిన డీఏలు, అరియర్సుతో పాటు.. ఒకటవ తేదీన జీతాలు, పెన్షన్ల కోసం ఆందోళన చేస్తుంటే.. మంత్రులు మాత్రం ఒకటో తేదీనే జీతాలు తీసుకుంటూ దర్జాగా ఏసీ కా కార్లలో తిరుగుతున్నారని, పైగా వారే తమతో చర్చల సందర్భంగా ప్రభుత్వం కష్టాల్లో ఉందంటూ బీద అరుపులు అరుస్తున్నారని ఉద్యోగులు విరుచుకు పడుతున్నారు. కరోనా కష్టాలు-ఆర్థిక నష్టాలు మంత్రులకు వర్తించవా అని నిలదీస్తున్నారు. ఈ ప్రభుత్వం ఉన్నంతవరకూ కరోనా కష్టాలుంటాయని ఓ ఉద్యోగ నేత తాజా చర్చల్లో చేసిన వ్యాఖ్య అబద్ధమేనని,ఆర్టీఐ లేఖతో రుజువయిందంటూ ఉద్యోగులు మండిప డుతున్నారు. తమకు ఒకటవ తేదీన జీతాలు-పెన్షన్లు ఇచ్చేందుకు సినిమా కష్టాలు చెబుతున్న సర్కారు.. అదే సినిమా కష్టాలు సచివులకు ఎందుకు వర్తింపచేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ చెబుతున్న 'సలహాదారులు' ఈ వివక్షకు ఏం సమాధానం చెబుతారని నిలదీస్తున్నారు.

## నా ప్రసంగం వీడియోపై చర్యలు తీసుకోవాలి

**టీడీపీ అనిత**

అనకాపల్లి రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ గాడి తప్పిందని, కొన్ని స్టేషన్లు కన్సల్టెన్సీ కేంద్రాల మాదిరిగా మారాయని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆరోపించారు. అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాల యంలో ఎస్పీ గౌతమిశాలిని కలిశారు. తన ప్రసంగం వీడియోను తప్పుడు విధానంలో ఎడిట్ చేసి సామాజిక మాధ్యమాల్లో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఫేక్ వీడియోలు చేసి వైరల్ చేసినవారిపై చర్యలు తీసుకోవా లని పాయకరావుపేట స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కోర్టులో పరిష్క రించుకోవాలని ఎస్ఐ సలహా ఇవ్వడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. దీనిపై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పులివెందులలో వైఎస్ వివేకా హత్య కేసు టెన్షన్..టెన్షన్ ...

కడప మార్చ్ 11 పులివెందులలో వైఎస్ వివేకా హత్య కేసు టెన్షన్ కొనసాగుతోంది. రేపు కడపలో సీబీఐ ఎదుట వైఎస్ భాస్కర్ రెడ్డి విచారణకు హాజరుకానున్నారు. అయితే భాస్కర్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేసే అవకాశం ఉన్నందున ఎంపీ అవినాష్ కుటుంబంతో పాటు వైసీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఎంపీ అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిలు నిందితులేనని.. అరెస్ట్‌లు తప్పవని హైకోర్టుకు సీబీఐ తేల్చిచెప్పింది. ఈ క్రమంలోనే అవినాష్ కుటుంబాన్ని అరెస్ట్‌ల టెన్షన్ పట్టి పీడిస్తోంది."వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డి !, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి ఇద్దరూ నిందితులే. వారిని అరెస్ట్ చేయాలని గత నెల 24న అవినాశ్ రెడ్డి విచారణ సందర్భంగానే నిర్ణయించాం. వారిని అరెస్టు చేస్తాం" అని సీబీఐ కుండబద్దలు కొట్టింది. తెలంగాణ హైకోర్టుకు ఈ విషయం సూటిగా చెప్పింది. అంతేకాదు... శుక్రవారం మూడోసారి విచారణకు హాజరైన అవినాశ్ రెడ్డి అరెస్టుకు సీబీఐ అధికారులు సర్వం సిద్ధం చేశారు. 'ఆ విచారణ పూర్తయ్యేలోపు ఏ క్షణమైనా అరెస్టు చేస్తాం' అని సీబీఐ న్యాయవాదులు హైకోర్టుకు కూడా చెప్పారు. కానీ... 'సోమవారం దాకా ఆగండి' అని హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలతో అరెస్టు నుంచి అవినాశ్ రెడ్డి తృటిలో తప్పించుకున్నట్లయింది.

# కమలం గూటికి నల్లారి..?



తిరుపతి, మార్చి 11, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బీజేపీలోకి చేరోబుతన్నట్టు సమాచారం. 2014ను ఆయన రాజకీయ అజ్ఞాతంలో ఉన్నారు. ఎలాంటి రాజకీయా కామెంట్స్ కానీ, రాజకీయాలపై అభిప్రాయాలు కాని చెప్పడం లేదు. ఉమ్మడి ఏపీకి చివరి సీఎంగా పని చేసిన ఆయన విభజన సమయంలో సమైక్యవాదాన్ని ఎత్తుకున్నారు. తర్వాత జరిగిన కీలక పరిణామాలతో రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఎన్నికలకు ఏడాదికిపైగానే ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు అప్పుడే రాజుకుంటున్నాయి. ఇప్పటికే వ్యూహప్రతివ్యూహాలతో తెలుగుదేశం, వైసీపీ ప్రజల్లో ఉండేలా ప్లాన్ చేస్తుంటే ఇప్పుడు బీజేపీ కూడా ఎత్తుగడలు వేస్తోంది. ప్రజల్లో ఉండేలా కార్నర్ మీటింగ్స్, ప్రజాసమస్యలపై పోరాటాల పేరుతో ఆ పార్టీ నేతలు చేస్తున్న పోరాటాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని చెబుతున్నారు. అయినా అందుకు సరిపడా బలం మాత్రం కనిపించడం లేదు. అందుకే ఏపీలో బలోపేతం అయ్యేలా పెద్ద ఎత్తున చేరికలను ప్రోత్సహించేలా వ్యూహాలను బీజేపీ రచిస్తోంది. అందులో భాగంగా ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఆయన కూడా దీనికి అంగీకరించారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే చేరిక ఉంటుందన్నది వారి అభిప్రాయం.బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారంలో ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్‌రెడ్డి ఆయనతో సమావేశం కానున్నారని తెలుస్తోంది. ఆయన బీజేపీలో చేరికపై ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగిపోయాయని.. ఇప్పుడు ఫైనల్‌గా అమిత్‌షాతో మాట్లాడబోతున్నారని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో సమైక్యవాదాన్ని ఎత్తుకున్న కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌కు పెద్ద షాకే ఇచ్చారు. ఓ ముఖ్యమంత్రిగా ఉంటూనే ఆయన ఎదురు తిరగడం అప్పట్లో పెను సంచలనమైంది. సమైక్యవాదానికి అనుకూలంగా ప్రెస్‌మీట్‌లు పెట్టిమరీ విభజనకతో కలిగే నష్టాలు వివరించారు. దీంతో ప్రభుత్వమే రెండు వర్గాలుగా చీలిపోయింది. అయినా వెనక్కి తగ్గకుండా ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. సీఎంగా కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పిన మాటలను అధిష్ఠానం పెద్దగా పట్టించుకోలేదు. రాష్ట్రాన్ని విభజించేసింది. దీంతో కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేసి సమైక్యాంధ్ర పేరుతో పార్టీ పెట్టారు. చెప్పు గుర్తుపై పోటీ చేసి 2014 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. తర్వాత ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోయింది. మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు కిరణ్ కుమార్ రెడ్డి. కాంగ్రెస్ లో చేరినా ఎప్పుడూ యాక్టివ్‌గా కనిపించలేదు కిరణ్‌కుమార్‌రెడ్డి. జాతీయ స్థాయిలో బాధ్యతలు ఇవ్వలేదు. ఏపీలో కీలక బాధ్యతలు ఇచ్చేందుకు అధిష్ఠానం చర్చలు జరిపినా ఆయన ఆసక్తి చూపలేదన్నది కాంగ్రెస్ నేతలు చెప్పే మాట. ఇప్పుడు ఏపీ సహా దేశంలో కాంగ్రెస్ ఉన్న పరిస్థితిలో అక్కడ ఉంటే ఎలాంటి ప్రయోజనం ఉండదని గ్రహించిన కిరణ్ కుమార్ పార్టీ మారేందుకు నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ మారుతున్నారంటూ ఎప్పటి నుంచో ఊహాగానాలు నడుస్తున్నాయి. ఓసారి టీడీపీ అని మరోసారి వైసీపీ అని ఇలా రకరకాలుగా ప్రచారం జరిగింది. ఆయన మాత్రం ఎక్కడా ఆ విషయాలపై రియాక్ట్ కాలేదు. తన అభిప్రాయాన్ని చెప్పలేదు. ఈ మధ్య ఓ టాక్‌షోలో పాల్గొన్నప్పటికీ రాజకీయాలపై ఏం మాట్లాడలేదు. అమరావతిపై మాత్రం రియాక్ట్ అయ్యారు. ఇప్పుడు ఆయన చూపు బీజేపీపై పడిందని టాక్ నడుస్తోంది. బీజేపీ, కిరణ్ కుమార్ రెడ్డి మధ్య ఎప్పటి నుంచో చర్చలు నడుస్తున్నట్టు తెలుస్తోంది. గతంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, హోంమంత్రి అమిత్‌షాతో కలిసినట్టు సమాచారం. ఇప్పటికే సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ పార్టీన వీడన వేళ కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వ్యక్తి పార్టీలోకి వస్తే బ్యాలెన్స్ అవుతుందన్నది బీజేపీ నాయకత్వం వ్యూహంగా ఉంది. రాయలసీమలో కూడా ఈయనతో బీజేపీ గెయిన్ కావచ్చని తెలుస్తోంది.కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరితే కీలక బాధ్యతలు అప్పగించాలని అధినాయక్వతం భావిస్తోంది. అమిత్‌షాతో చర్చలు సఫలమై పార్టీలో కిరణ్ కుమార్ రెడ్డి చేరితే దక్షిణాది పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

## తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదం

**నిలిచిపోయిన ట్రాఫిక్**

తిరుమల,మార్చి11: ఘాట్ రోడ్డుపై ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం తిరుపతి నుంచి తిరుమల వెళుతున్న ఆర్టీసీ బస్సు.. మోకాళ్ల పర్వతం దగ్గర.. ముందు వెళుతున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు వెనక భాగం దెబ్బతినటంతోపాటు.. కారులో నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో మొదటి ఘాట్ రోడ్డులో వాహనాలు నిలిచిపోయాయి. ప్రమాదం జరిగిన మోకాళ్ల మిట్ట నుంచి తిరుమల జీఎన్సీ టోల్ గేట్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డు మధ్యలో ప్రమాదం జరగటంతో.. ఎక్కడిక్కడ వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన కారును, ఆర్టీసీ బస్సున పక్కకు తీసి.. ట్రాఫిక్ క్లియర్ చేశారు. సుమారు గంట తర్వాత ట్రాఫిక్ క్లియర్ అయ్యిందని.. ప్రమాదంలో గాయపడిన కారులో వ్యక్తులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని ప్రకటించారు తిరుమల అధికారులు. ప్రస్తుతం మొదటి ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలు సాగుతున్నాయని.. ప్రమాదం జరిగిన ప్రదేశంలో స్లోగా వెళుతున్నాయని చెబుతున్నారు అధికారులు.

## స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో కీలక పరిణామం

విశాఖపట్నం మార్చ్ 11 స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. నలుగురు కీలక నిందితులను కస్టడీకి ఇవ్వాలంటూ మనీలాండరింగ్ ప్రత్యేక న్యాయస్థానంలో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నెల మొదటి వారంలోనే నలుగురిని ఈడీ అరెస్ట్ చేసింది. మార్చి 4న నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. ప్రస్తుతం వైజాగ్ జైల్లో నిందితులు ఉన్నారని, నిందితుల కస్టడీ పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు సాగాయి. నిందితుల తరపున వాదించేందుకు ఢిల్లీ, కలకత్తా, ముంబై నుంచి న్యాయవాదులు వచ్చారు. విచారణ సోమవారానికి వాయిదా వేసినట్లు న్యాయస్థానం తెలిపింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ఎండీ ఆర్జా శ్రీకాంత్ రెండోవ రోజు విచారణకు హాజరయ్యారు. సాయంత్రం 6 గంటలకు విచారణ పూర్తికావడంతో శ్రీకాంత్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. ఈ కేసులో కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఈడీ పేర్కొంది. ఈ కేసులో మొత్తం నలుగురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్న ఈడీ అధికారులు తెలిపారు. సీమెన్స్ సంస్థ మాజీ ఎండీ సౌమ్యాద్రిశేఖర్ బోస్ అరెస్ట్‌తోపాటు డిజైన్ టెక్ ఎండీ వికాస్ వినాయక్, పీవీఎస్‌పీఐడీ స్కిల్ సీఈవో ముకుల్‌చంద్ అగర్వాల్, సారా చార్టెర్డ్ అసోసియేట్స్‌కు చెందిన సురేష్ గోయల్‌ను అరెస్ట్ చేసినట్లు ఈడీ అధికారులు చెప్పారు. నిందితులను విశాఖ ఈడీ కోర్టులో హాజరుపర్చినట్లు అధికారులు వెల్లడించారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్ రెడ్డిపై టీడీపీ అనిత ఫిర్యాదు

విశాఖపట్నం వైసీపీ ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర మహి ళా అధ్యక్షురాలు అనిత విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సజ్జల కుమారుడు తన వ్యాఖ్యలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడుతున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. చంద్రబాబును గద్దె దింపాలని, జగన్మోహన్ రెడ్డి సీఎం అవ్వాలని తాను అనలేదని.. ఇలాంటి వ్యాఖ్యలను ఎడిట్ చేయడం దారు ణమని మండిపడ్డారు. ఇది మహిళా దినోత్సవం రోజున తమ అనుకూల మీడియాలో కూడా ప్రసారం చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూ రు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుం దని తెలిపారు. ఈ విషయంపై తమ నియోజకవర్గం పాయకరావుపేటలో కూడా ఫిర్యాదు చేసినట్లు టీడీపీ నేత చెప్పారు.వైసీపీ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండి పడ్డారు. ప్రభుత్వాన్ని ఎవరైనా నిలదీస్తే వారిపై కేసులు పెడతారని... తమపై ఇష్టనుసారంగా సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే ఫిర్యాదు మాత్రం తీసుకోరని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందన్నా రు. దిశ పీఎస్ పెట్టారని... అసలు దిశ చట్టం ఉందా అని ప్రశ్నించారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు అనిత డిమాండ్ చేశారు.

## షెడ్యూల్ కన్నా నెల ముందే టర్కీ ఎన్నికలు

**మే 14న ఈ ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్**

అంకారాతిరుమల,మార్చి11(ఆర్ఎన్ఎ): గత నెల్లో తీవ్ర భూకంపం సంభవించినప్పటికీ టర్కీలో షెడ్యూల్ కన్నా ఒక నెల ముందుగానే పార్లమెంటరీ, అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. మే 14న ఈ ఎన్నికలు నిర్వహించడానికి శుక్రవారం అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగన్ ప్రకటించారు. రెండు దశాబ్దాల పాటు అధికారంలో వున్న ఎర్డోగన్ ఈసారి కూడా ఎన్నికవాలని భావిస్తున్నారు. దశాబ్దాల కాలంలో దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికలుగా వీటిని పరిగణిస్తున్నారు.

# టీడీపీ ప్రచారం

ఎమ్మిగనూరు శనివారం నాడు ఎమ్మెల్సీ ప్రచారం చివరి రోజు 16వ వార్డు ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ దాదాసాహెబ్ ఆధ్వర్యంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని శారద కాన్వెంట్ లైను గిప్సన్ కాలనీ, రామయ్య కొట్టాలు అబ్దుల్లా నగర్ తదితర ఆయా ఏరియాలలో గల పట్టభద్రులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి తరపున పోటీ చేయుచున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ బ్యాలెట్ నమూనా చూపిస్తూ, ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అలాగే పట్టభద్రుల, నిరుద్యోగుల, ప్రయివేటు ఉద్యోగుల సమస్యలను శాసన మండలిలో వినిపించే సత్తా ఉన్న తెలుగుదేశం అభ్యర్థి భీమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి వారికి ఓటు వేసి వేయించి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇంచార్జ్ కామర్థి మహేష్, బూత్ కన్వీనర్, బి రఘు, గంగన్న, దాదా కలందర్, అబ్దుల్లా , మహబూబ్ భాష, ఫయాజ్ మరియు వార్డ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

### ఓటర్లను కోరిన చైర్మన్ సింగ సాని గురు మోహన్

బద్వేలు వైయస్సార్సీపి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిల కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వారికి మద్దతు ఇవ్వాలని ఆడా చైర్మన్ సింగ సాని గురు మోహన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా పట్టబద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇచ్చినట్లుగానే భావించాలని తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాజకీయాలకు అతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు అమలవుతున్న పథకాలు ప్రవేశ పెట్టలేదని అన్నారు ఈనెల 13వ తేదీ జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు 2024 సార్వత్రిక ఎన్నికలకు రెఫరాండంగా భావించి ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఇతర ప్రాంతాల్లో ఉన్న స్థానిక ఓటర్లను రప్పించి వారిచేత ఓట్లు వేయించాలని కోరారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాక నాడు నేడు పేరుతో పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని గురు మోహన్ అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఇరువురు అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు శాసనమండలిలో ప్రశ్నించే వారికి ఓట్లు వెయ్యాలని ఆయన కోరారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోరు రసవత్తరం

**భారీగా ఓటర్లకు తాయిలాలు**
**ఉపాధ్యాయ సంఘాల్లో చీలికలు**
**సిట్టింగ్ స్థానాలను కాపాడుకునే పనిలో పిడిఎఫ్**
**పాగా వేసేందుకు అధికారపక్షం, ఇండిపెండెంట్ అభ్యర్థులు కసరత్తు**
**తప్పని బహుముఖ పోరు**

బద్వేలు రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. మునుపెన్నడు లేని విధంగా ఆసక్తికర పోటీ జరుగుతోంది. గతంలో కంటే పోటీ చేసే వారి సంఖ్య పెరిగింది. ఎన్నికల్లో గెలుపొందేందుకు అభ్యర్థులు ఎవరికి వారు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఉపాధ్యాయ సంఘాల్లో భారీగా చీలికలు వచ్చినట్లు తెలుస్తోంది. అదే సందర్భంలో ఓటర్లకు భారీగానే తాయిలాల పంపిణీ జరుగుతోంది. సిట్టింగ్ స్థానాలను కాపాడుకునేందుకు పిడిఎఫ్ అభ్యర్థులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. అలాగే ఆ అభ్యర్థులకు గతంలో మద్దతు ఇచ్చిన కొన్ని సంఘాలు అధికారపక్షం, ఇండిపెండెంట్ అభ్యర్థులకు మద్దతు పలుకుతున్నారు. దాంతో పోటీ హోరాహోరీగా జరుగుతోంది. కొందరు ఓటుకు మూడు నుంచి 5000 రూపాయలు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పిడిఎఫ్ అభ్యర్థులకు ఈ దఫా గట్టి పోటీ ఎదురవుతోంది. ఈ రెండు స్థానాలలో బహుముఖ పోరు జరుగుతోంది. వివరాల్లోకి వెళితే..... కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలను కలిపి పశ్చిమ రాయలసీమ గాను, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలను తూర్పు రాయలసీమ నియోజకవర్గంగాను ఏర్పాటు చేశారు. ఈ రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలలో నువ్వా? నేనా? అన్న రీతిలో పోరు జరుగుతుంది. ఉపాధ్యాయుల్లో ప్రభుత్వ వ్యతిరేకత అధికంగా ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ అపప్రదను తొలగించేందుకు అధికారపక్షం ఈ ఎన్నికలను ఒక అవకాశంగా ఎంచుకుంది. ఉంటే ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందని తెలుసుకునేందుకు అధికారపక్షం ఓ ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. తాము మద్దతునిచ్చిన అభ్యర్థుల విజయానికి అధికార పక్షం శాయి శక్తులా ప్రయత్నిస్తోంది. మరోవైపు సిట్టింగ్ స్థానాలను తిరిగి నిలుపుకునేందుకు పిడిఎఫ్ అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతునిచ్చిన వారు ఈ దఫా అనూహ్యంగా స్వతంత్ర అభ్యర్థులుగా పోటాపోటీగా రంగంలోకి దిగారు. వీరికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయ సంఘాలు, తెలుగుదేశం పార్టీ మద్దతు కూడా ఉండటంతో పోటీ బహుముఖంగా సాగుతోంది. ఎన్నికలలో మునిసిపల్ టీచర్ల ఓట్లు కీలకం కానున్నాయి. వీరి ఓట్లు ఎవరికి ఎక్కువగా పడితే వారు విజయం సాధించే అవకాశం ఉంది. మారుమూల ప్రాంతాల్లో ఉండే టీచర్లు ఎక్కువమంది రాకపోతే ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉంది. పశ్చిమ రాయలసీమలో చాలామంది పోటీపడుతున్నప్పటికీ ప్రధానంగా నలుగురు అభ్యర్థుల మధ్య బహుముఖ పోటీ నెలకొంది. ఇక సిట్టింగ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తన మాతృ సంఘం ఎస్ టి యు గట్టి మద్దతు ఉంది. యుటిఎఫ్ కూడా కత్తికే మద్దతు పలుకుతోంది. గతసారి గెలుపులో కీలక పాత్ర పోషించిన హెడ్మాస్టర్స్ అసోసియేషన్ నుంచి ఈసారి జీవి నారాయణరెడ్డి పోటీలో నిలిచారు. అలాగే గతంలో మద్దతు ఇచ్చిన సంఘాలు స్కూల్ అసిస్టెంట్స్, పి ఈ టి అసోసియేషన్ మినహా మిగిలిన సంఘాలు దూరమయ్యాయి. ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్, ఎంఈఓ అసోసియేషన్, పండిత పరిషత్ సంఘాలు పిడిఎఫ్ అభ్యర్థికి వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ పిడిఎఫ్ అభ్యర్థి ధీమాగానే ఉన్నారు. ఏపీటిఎఫ్ తరపున చలమల అనిల్ కుమార్ రెడ్డి అనే అభ్యర్థి బరిలో ఉన్నారు. ఇక అధికార పక్షం అభ్యర్థిగా ప్రైవేట్ స్కూళ్ల సంఘం ప్రతినిధి రామచంద్రారెడ్డి పోటీలో ఉన్నారు. నియోజకవర్గంలో సుమారు 25 వేల ఓట్లు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు టీచర్లు చెరి సగం ఉన్నారు. ప్రైవేటు టీచర్లను ఆకట్టుకోవడంలో అధికార పక్షం ముందంజలో ఉంది. ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి అధికార పక్షానికి గట్టి పోటీదారుగా ఉన్నారు. గతంలో కత్తి నరసింహారెడ్డి పై పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో ఒంటేరు ఓడిపోయారు. ఈ స్థానంలో మొత్తం 12 మంది బరిలో ఉన్నారు. ఇక తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోటీని పరిశీలిస్తే ఇక్కడ త్రిముఖ పోటీ జరుగుతున్నట్లు కనిపిస్తోంది. అధికార పక్షం అభ్యర్థిగా ప్రైవేటు స్కూళ్ళ, కాలేజీల యజమాని పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి పిడిఎఫ్ తరపున యూటీఎఫ్ కు చెందిన బాబు రెడ్డి, ఇండిపెండెంట్గా ఎల్సీ రమణారెడ్డి బరిలో ఉన్నారు. ఈ స్థానంలో మొత్తం 8 మంది పోటీకి దిగారు. ఈ నియోజకవర్గంలో 26 వేల ఓట్ల వరకు ఉన్నాయి. ప్రచారంలో అధికారపక్షం అభ్యర్థి ముందంజలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల్లో ప్రభుత్వం పైన వ్యతిరేకత అధికంగా ఉంది. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూళ్ళ యజమానులు గెలిచింది లేదు. అయితే గత ఓటములను కాదని ఈ దఫా ఎలాగైనా గెలవాలని ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. మరో సిట్టింగ్ పిడిఎఫ్ స్థానమైన తూర్పు రాయలసీమ స్థానంలో మూడు దఫాలు విటపు బాలసుబ్రమణ్యం గెలిచారు. ఇప్పుడు ఆ స్థానంలో బాబు రెడ్డి బరిలో ఉన్నారు. గతంలో హ్యాట్రిక్ కొట్టాం... ఇప్పుడు కూడా గెలుస్తాం అన్నధీమా వారిలో ఉంది. ఎస్ టి యు మద్దతు ఉన్న ఓట్లన్ని ఈయనకు బదిలీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది ఇండిపెండెంట్ అభ్యర్థి ఎల్ సి రమణారెడ్డి పుంజుకుంటున్నారు. ఈయనకు పెద్ద సంఘమైన సిపిఎస్ ఉపాధ్యాయ సంఘంతో పాటు, తెలుగుదేశం అనుబంధ సంఘమైన టి ఎన్ యు ఎస్ మద్దతునిస్తోంది. గతంలో ఈయన యూటీఎఫ్ లో పనిచేశారు. ఆ ఓట్లు చాలావరకు బదిలీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ త్రిముఖ పోటీ జరుగుతోంది. ఇదిలా ఉండగా పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు చేరాయని పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థులు ఈనెల 13 న తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

నంద్యాల మార్చి 14 వ తేదీన నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి డాక్టర్. వెంకటరమణ సార్ గారు నంద్యాల యం. ఎస్. నగర్ మరియు గాంధి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. తనిఖీలో భాగంగా ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలకు ఆల్ బెండ జోల్ -400 ఎం. జి నులిపురుగుల మాత్రల పంపిణి వివరాలు, కార్యక్రమం పర్యవేక్షణ ఏర్పాట్లు గురించి వైద్యాధికారులను విచారించారు. రెండు అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల వివరాలు, 1-19 సంవత్సరాల లబ్ధిదారుల వివరాలు, అంగన్వాడీ కేంద్రాలు, అందులో ప్రీ స్కూల్ 3-6 సంవత్సరాల పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం మార్చి 14 వ తేది 100% విజయవంతం చేయుటకు కార్యక్రమంలో పాల్గొనే సమన్వయ శాఖల మండల అధికారులు, అనగా విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, కార్యక్రమం పర్యవేక్షణ సిబ్బంది సమన్వయము తో కలిసి పని చేయాలని వైద్యాధికారులకు సూచించారు. నంద్యాల జిల్లాలో మొత్తం 1-19 సంవత్సరముల లబ్ధిదారులు 4 లక్షల మంది ఉన్నారని, ఆల్ బెండ జోల్ -400 ఎం.జి మాత్రలు జిల్లాలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ద్వారా వారి పరిధిలో ని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలకు, ప్రాథమిక పాఠశాల ల నుండి డిగ్రీ మొదటి సంవత్సరము మరియు వృత్తి విద్యా సంస్థలలో చదువున్న విద్యార్థుల వరకు మాత్రలు జిల్లా కలెక్టరు వారి ఆదేశాల ప్రకారం పంపిణి చేయడం జరిగినదని, కార్యక్రమం అమలులో ఎలాంటి పొరబాట్లు జరగకుండా వైద్యులు, వైద్య సిబ్బంది అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు వహించాలని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా ఇంచార్జి అధికారి డాక్టర్. కాంతారావు నాయక్ సార్ గారు తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి వెంట ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారులు డాక్టర్. కాంతారావు నాయక్ మరియు డాక్టర్. చంద్రశేఖర్ ఉన్నారు.

# చందనం స్మగ్లర్ లాల్ బాషపై పిడి యాక్టు

కడప కరడు గట్టిన అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ షేక్ సిపంతి బాషపై పోలీసులు పిడి యాక్టు ప్రయోగించారు. కడప జిల్లా చాపాడు మండలం ఖాదర్ పల్లి గ్రామానికి చెందిన బాష గత 10 సంవత్సరాలుగా ఎర్ర చందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడు. 2013 వ సం. నుండి ఇప్పటివరకు బాషపై 71 ఎర్ర చందనం కేసులు నమోదయ్యాయి. 2003 నుండి ఇతని పై 85 దొంగతనం కేసులు నమోదయ్యాయి. ఇతనికి అనేక మంది అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలున్నాయని పోలీసులు సమాచారం. బాష తమిళనాడు రాష్ట్రం నుండి కూలీలను తీసుకుని వచ్చి జిల్లాలోని రైల్వే కోడూరు, బలుపల్లి, సానిపాయ, అట్లూరు, చెన్నూర్, బద్వేల్, గువ్వలచెరువు ఘాట్ మరియు సుండుపల్లి ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో దుంగలను నరికించి వాటిని దుంగలుగా చేయించి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసి అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లకు విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నాడు. బాష పై పి.డి చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నిర్ణయించారు

# త్రివిక్రమ్, మహేశ్ సినిమాపై భారీ అంచనాలు



అతడు,ఖలేజా తర్వాత సూపర్ స్టార్ మహేశ్ బాబు త్రివిక్రమ్ కాంబోలో మూవీ వస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రం ఎప్పుడు అనౌన్స్ చేశారో అప్పటి నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మహేశ్ సరసన పూజా హెగ్దే నటిస్తోంది. అయితే ఈ సినిమా నుంచి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ అయితే వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా.. ఏప్రిల్ నెలాఖరుకు పాటలు ఒక ఫైట్ మినహా మిగతా టాకీ పార్ట్ అంతా పూర్తి చేసేలా ప్లానింగ్ చేశారట. త్రివిక్రమ్ పక్కా ప్లానింగుతో ఈ సినిమా విషయంలో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. మహేష్ బాబు తన 28వ చిత్రం.. కాబట్టి ప్రస్తుతానికి ఈ సినిమాను ఎంబి 28 వర్కింగ్ టైటిల్‌తో పిలుస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం మూడు ఫైట్లు ఉండనున్నాయని సమాచారం. ఇక ఈ చిత్ర టైటిల్ను ఛస్తే అని ఫిక్స్ చేసినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇందులో ఎంత నిజం ఉందో అంటే అధికారిక ప్రకటన వచ్చేదాక వేచి చూడాల్సిందే. ఇక ఇటీవల మహేశ్ సోషల్ మీడియాలో మహేష్ బాబు ఫోటోలు పోస్ట్ చేసిన విషయం గుర్తు ఉండే ఉంటుంది. స్లీవ్ లెస్ టీ షర్టులో మహేష్ కండలు చూపిస్తూ కనిపించారు. అయితే ఈ కండలు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్న తాజా సినిమా కోసమా? ఆ తర్వాత దర్శక ధీరుడు రాజమౌళితో చేయబోయే పాన్ ఇండియా / వరల్డ్ సినిమా కోసమా? అనేది తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయక తప్పదు.ఇక ఈ సినిమాను హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మహర్షి' తర్వాత మరోసారి మహేష్ బాబు సరసన పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్నారు. ఇందులో మరో కథానాయికగా శ్రీలీల నటిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం ఏప్రిల్ నెలలో సినిమా లోని పాటలు మరియు యాక్షన్ సన్నివేశాలు మినహా మొత్తం చిత్రీకరణ ముగించాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ ఆ దిశగా ఎ÷-లాన్ చేసి షూట్ చేస్తున్నాడు. ఒక వైపు షూటింగ్ ను చకచక పూర్తి చేస్తూనే మరో వైపు సినిమా ఫస్ట్ లుక్ ను కూడా విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఉగాది సందర్భంగా మహేష్ బాబు.. త్రివిక్రమ్ కాంబినేషన్ లో సినిమా ఫస్ట్ లుక్ ను విడుదల చేయబోతున్నారు. ఆసమయంలోనే సినిమా టైటిల్ ను కూడా త్రివిక్రమ్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.




# జెట్ స్పీడ్ తో టాలీవుడ్‌లో బాలీవుడ్ భామలు!

వరల్డ్ వైడ్ ఇప్పుడు టాలీవుడ్ ఏ రేంజ్ లో ఫేమస్ అవుతుందో చూస్తునే ఉన్నాం. భారీ బడ్జెట్ చిత్రాలతో ఇండియానే షేక్ చేస్తున్న పరిశ్రమగా పేరుగాంచింది. అందుకే అన్ని భాషల నటులు ఇప్పుడు టాలీవుడ్ వైపు చూస్తున్నారు. తాజాగా బాలీవుడ్ భామలు ఒకరి వెంట మరొకరు క్యూ



కడుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే 'ఆర్ ఆర్ ఆర్' సినిమాతో అలియాభట్ లాంచ్ అయిన సంగతి తెలిసిందే.సీత పాత్రలో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఇక 'ప్రాజెక్ట్ -కె' సినిమాతో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే లాంచ్ అవుతుంది. ఈసినిమా కోసం ఏకంగా 20 కోట్లు పారితోషికం చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలలో ఎంతో మందిని పరిశీలించి దీపిక అయితేనే డార్లింగ్ సరసన మ్యాచ్ అవుతుందని ఏరికోరి మరి ఎంపిక చేసారు. ఇక యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాతో అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది.ఈ సినిమా కోసం జాన్వీకి ఏకంగా 10 కోట్లు చెల్లిస్తున్నట్లు సమాచారం. జాన్వీ ఎంట్రీ కోసం కొరటాల అండ్ టీమ్ గట్టి ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యారు. వాస్తవానికి ఈ ఛాన్స్ అలియాభట్ కి రావాలి. అలియా డేట్లు సర్దుబాటు చేయడం కుదరక వదులుకోవాల్సి వచ్చింది. ఇక కియారా అద్వాణీ ఇప్పటికే తెలుగులో కొన్ని సినిమాలు చేసింది. ప్రస్తుతం ఉత్తరాదిన ఆమె క్రేజ్ చూసి శంకర్ ఆర్సీ 15 లో చరణ్ కి జోడీగా ఎంపిక చేసారు.కియారా కూడా ఈ సినిమాకి భారీగానే ఛార్జ్ చేస్తుంది. ఇక గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా ఇప్పటికే 'తుఫాన్' సినిమాతో లాంచ్ అయింది. ఆ సినిమా కి అప్పట్లో 10 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చారు. ఇలా బాలీవుడ్ ఫస్ట్ క్లాస్ హీరోయిన్లంతా ఒకరి తర్వాత ఒకరు టాలీవుడ్ లో లాంచ్ అవుతున్నారు. అందుకు భారీగానే పారితోషికం తీసుకుంటున్నారు. ఇంకా పిలిచి ఛాన్స్ ఇవ్వాలేగానీ రంగంలోకి దిగిపోవడానికి చాలా మంది భామలు క్యూలో ఉన్నారు.

# కోహ్లికి సాధ్యం కాలేదు.. పుజారా సాధించాడు! 'తొలి బ్యాటర్'గా..



టీమిండియా నయావాల్ ఛతేశ్వర్ పుజారా చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టు సందర్భంగా అరుదైన ఘనత సాధించాడు.పటిష్ట ఆస్ట్రేలియా జట్టు మీద టెస్టుల్లో 2000 పరుగులు పూర్తి చేసుకున్న నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు.తన సమకాలీకులకు సాధ్యం కాని రీతిలో అందరి కంటే ముందే ఈ మైలురాయిని చేరుకున్న బ్యాటర్‌గా పుజారా ఘనత వహించాడు. ఆసీస్‌పై టెస్టుల్లో మెరుగైన రికార్డు కలిగిన భారత స్టార్ విరాట్ కోహ్లి ఇప్పటి వరకు 1793 పరుగులు చేయగా.. అతడి కంటే పుజారా 219 పరుగులు ముందంజలో నిలిచాడు. రన్‌మెషీన్ కోహ్లిని దాటి ఓవరాల్‌గా నాలుగో స్థానం ఆక్రమించాడు.రోహిత్‌తో కలిసి సంయుక్తంగాఅంతేకాదు..టెస్టుల్లో అత్యంత వేగంగా 2000 పరుగులు పూర్తి చేసుకున్నమూడో భారత బ్యాటర్‌గానూ పుజారా రికార్డులకెక్కాడు. మహ్మద్ అజారుద్దీన్ (33 ఇన్నింగ్స్) తర్వాత రోహిత్ శర్మ(36 ఇన్నింగ్స్)తో కలిసి సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో సచిన్ టెండుల్కర్(38), వీరేంద్ర సెహ్వాగ్(39), విరాట్ కోహ్లి(39), రాహుల్ ద్రవిడ్(41)లను పుజారా అధిగమించాడు.1000 పరుగుల ఘనతదే విధంగా.. టెస్టుల్లో వరల్డ్ నంబర్ 1 ఆస్ట్రేలియా మీద సొంతగడ్డపై 1000 పరుగులు చేసుకున్న బ్యాటర్‌గానూ పుజారా ఘనత సాధించాడు. ఇక బోర్డర్- గావస్కర్ ట్రోఫీ2023లో ఇప్పటి వరకు పుజారా మూడు టెస్టుల్లో నమోదు చేసిన స్కోర్లు 7,0,31 నాటౌట్, 59.బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులు సాధించిన భారత బ్యాటర్లు(ఇప్పటి వరకు)సచిన్ టెండుల్కర్- 34 మ్యాచ్‌లలో 3262 పరుగులువీవీఎస్ లక్ష్మణ్- 29 మ్యాచ్‌లలో 2434 పరుగులురాహుల్ ద్రవిడ్- 32 మ్యాచ్‌లలో 2143 పరుగులుఛతేశ్వర్ పుజారా- 24 మ్యాచ్‌లలో 2012 పరుగులు(ఇన్నింగ్స్ కొనసాగుతోంది)విరాట్ కోహ్లి- 24 మ్యాచ్‌లలో 1793 పరుగులు.ఇక ఇప్పటి వరకు బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సచిన్, లక్ష్మణ్, ద్రవిడ్ అత్యుత్తమ స్కోర్లు వరుసగా.. 241 నాటౌట్, 281, 233 కాగా.. పుజారా 204, కోహ్లి 169 పరుగులు చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**